PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :182 | పేజీలు : 8 | వెల రూ.5 | బుధవారం.22.07.2026
ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh

WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
70326 93467
WANTED REPORTERS

# నీట్ పేపర్ లీక్.. ఘోర పాపం

## నిందితులకు కఠిన శిక్ష తప్పదు: ప్రధాని మోదీ

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడేవారిని వదిలిపెట్టం
- పరీక్షల భద్రత, పారదర్శకతకు పటిష్ఠమైన వ్యవస్థ రూపొందిస్తాం

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీని ప్రధాని నరేంద్ర మోదీ 'ఘోర పాపం'గా అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, నిందితులకు అత్యంత కఠినమైన శిక్ష విధించాలని స్పష్టం చేశారు. పేపర్ లీకేజీలను అరికట్టడం దేశ బాధ్యత అని పేర్కొన్నారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశంలో ప్రధాని చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు.

ఢిల్లీ, ప్రభాత సూర్యుడు



### పరీక్షా వ్యవస్థలో సంస్కరణలు

పేపర్ లీకేజీలు దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా పటిష్ఠమైన విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పరీక్షల భద్రత, పారదర్శకతపై ప్రత్యేక దృష్టి సారించి, సమర్థవంతమైన వ్యవస్థను రూపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

### ఎన్‌డీఏ భేటీలో పలు అంశాలపై చర్చ

ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నీట్ వివాదంతో పాటు పార్లమెంట్ సమావేశాలు, ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై కూడా చర్చ జరిగినట్లు కిరణ్ రిజిజు వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, యువత భవిష్యత్తు దృష్ట్యా అధికార, ప్రతిపక్ష సభ్యులంతా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని ప్రధాని పిలుపునిచ్చినట్లు తెలిపారు.

### నిందితులపై కఠిన చర్యలు

నీట్ పేపర్ లీక్ వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టిందని ప్రధాని పేర్కొన్నట్లు రిజిజు తెలిపారు. కేసులో ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేసి, 13 మంది ప్రస్తుతం జైలులో ఉన్నారని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే చర్యలను ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని ఆదేశించినట్లు వెల్లడించారు.

### విద్యార్థుల విశ్వాసమే ప్రధానం

నీట్ వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షలపై విద్యార్థుల విశ్వాసాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ప్రధాని పేర్కొన్నట్లు రిజిజు తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. లీకేజీ కారణంగా రద్దైన నీట్‌యూజీ పరీక్షను విజయవంతంగా మళ్లీ నిర్వహించి, ఫలితాలను కూడా నిర్ణీత సమయంలో ప్రకటించినట్లు వివరించారు.

# పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్న హరీశ్ రావు: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, ప్రభాత సూర్యుడుఈ ప్రభుత్వంలో సన్న వడ్ల కుంభకోణం అనేది అవాస్తవమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై మీడియా – సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. కొందరు కావాలని సన్న వడ్ల కుంభకోణం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఈ కుంభకోణం జరిగి ఉండవచ్చని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. ధరలు పెంచి టెండర్ కోడ్ చేస్తే.. ఎవ్వరూ ముందుకు రాలేదని అన్నారు. అందుకే మళ్ళీ పిలిచారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిపారుదలలో ఎక్స్‌పర్ట్ అయితే.. హరీశ్ రావును మంత్రి పదవి నుంచి కేసీఆర్ ఎందుకు తొలగించారంటూ ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. ముందు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావుకు సూచించారు. దేవాదులలో 7 పంపులు నడుస్తున్నాయని.. నేడు మరో రెండు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రూ.14 వందల కోట్ల సంగతి ఏమిటో ముందు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఎల్ నినో సవాళ్లకు తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళిక: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, జులై 21(ప్రభాత సూర్యుడు: ఎల్ నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎల్ నినోపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రి మహమ్మద్ అజారు ద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లు వివ రించారు. ప్రతి గ్రామంలో ఎల్ నినోపై అవగాహన కల్పించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులకు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం అంది స్తున్నట్లు తెలిపారు. పగటి పూట సోలార్ విద్యుత్ వినియోగం పెంచి ఆర్థిక భారం తగ్గి స్తామని చెప్పారు. ఎల్ నినో కారణంగా వర్షాకాలంలోనూ వేసవిలో ఉన్నంత విద్యుత్ డిమాండ్ ఉందని వివరించారు. గ్రిడ్ స్థిరత్వానికి స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాల వారీగా కూడా ఎల్ నినో అవగాహన సదస్సులు నిర్వ హించాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.

- తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు..



# కాకతీయ.. ఎయిర్‌పోర్ట్!

## మామునూర్‌కు కళా వైభవం

- మామునూరు ఎయిర్‌పోర్టుకు ₹496.86 కోట్లు
- సరికొత్త డిజైన్లను రూపొందించేలా ప్లాన్
- కాకతీయుల కళావైభాన్ని ప్రతిబింబించేలా ఆకృతులు
- ఆదిలాబాద్, పెద్దపల్లి ఎయిర్ పోర్టులకూ గ్రీన్ సిగ్నల్

ఉత్తర తెలంగాణ ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరపడబోతోంది. చారిత్రక నగరం వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం భారీ అప్‌డేట్ ఇచ్చింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ప్రాజెక్ట్‌కు సూత్రప్రాయ అనుమతులు మంజూరు చేయడమే కాకుండా, పనులను వేగవంతం చేసేందుకు గ్రౌండ్‌వర్క్ స్టార్ట్ చేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టుబట్టి కేంద్రంతో జరిపిన చర్చలు ఫలించడంతో ఇప్పుడు మామునూరు ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపనకు లైన్ క్లియర్ అయింది.

వరంగల్, ప్రభాత సూర్యుడు

### ₹496.86 కోట్లతో మామునూరు రీఎంట్రీ

రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, ఎం. అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ రాతపూర్వక సమాధానమిచ్చారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి కోసం ఏఏఐ సుమారు ₹496.86 కోట్ల అంచనా వ్యయానికి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఇప్పటికే రన్‌వే, ఆప్రాన్, టాక్సీవే, కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు సంబంధించి ప్రాథమిక టెండర్ ప్రక్రియ ఏఏఐ ప్రారంభించడం విశేషం. భూసేకరణ, మిగిలిన చట్టబద్ధ అనుమతులు వేగంగా పూర్తయితే శంకుస్థాపన చేసి పనులు పరుగులు తీయిస్తామని తెలిపారు.

### కాకతీయుల కళా వైభవంతో టెర్మినల్ డిజైన్..

వరంగల్ సంస్కృతికి అద్దం పట్టేలా ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ భవనాన్ని ప్రాచీన కాకతీయుల శిల్పకళా రీతుల్లో డిజైన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనివల్ల పర్యాటక రంగానికి పెద్దపీట వేసినట్లవుతుంది.

### ఆదిలాబాద్, పెద్దపల్లి ఎయిర్‌పోర్టుల అప్‌డేట్

కేవలం వరంగల్ మాత్రమే కాకుండా రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ విమానాశ్రయాల ఏర్పాటుపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఆదిలాబాద్‌లో ఉన్న పాత ఎయిర్ ఫీల్డ్‌ను సివిల్, మిలిటరీ అవసరాల కోసం ఉపయోగించేందుకు ఏఏఐ రీసెర్చ్ పూర్తి చేసింది. దీనికి కావలసిన అదనపు భూమి వివరాలను ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వానికి పంపింది. పెద్దపల్లిలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై ఏఏఐ ప్రీఫీజిబిలిటీ అధ్యయనం పూర్తి చేసి రిపోర్టులను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది.



# సిద్దిపేట 1000 పడకల ఆసుపత్రిలో మిగిలిన 5% పనులను వెంటనే పూర్తి చేయాలి

**బీఆర్ఎస్ యువ నాయకుడు సామల సాయి ప్రేమ్**



ప్రభాత సూర్యుడు – సిద్దిపేట అర్బన్సిద్దిపేట జిల్లా ప్రజల కల అయిన 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, అప్పటి ఆర్థిక శాఖ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కృషితో సుమారు 95 శాతం పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం మిగిలి ఉన్న 5 శాతం పనులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ యువ నాయకుడు సామల సాయి ప్రేమ్ డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యానికి అత్యంత కీలకమైన ఈ ఆసుపత్రి ప్రారంభమైతే సిద్దిపేట జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. చిన్నచిన్న పనులు మిగిలి ఉన్నప్పటికీ ఆసుపత్రి ప్రారంభంలో జాప్యం జరగడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అవసరమైన వైద్య సిబ్బందిని నియమించి, అత్యాధునిక వైద్య పరికరాలతో వెంటనే ఆసుపత్రిని ప్రారంభించాలని సామల సాయి ప్రేమ్ కోరారు.

# బూరుగుపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వ్యవసాయ పద్ధతులపై గ్రామ సభ నిర్వహణ

ప్రభాత సూర్యుడు – సిద్దిపేట అర్బన్ సిద్దిపేట మండలం బూరుగుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈరోజు వ్యవసాయ పద్ధతులు, ఎల్-నినో ప్రభావం, పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ మరియు



కంటింజెన్సీ ప్రణాళికలపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఎల్-నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను వివరించి, రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అలాగే పంటల వైవిధ్యీకరణ, నీటి వనరులను పొదుపుగా వినియోగించడం, ప్రత్యామ్నాయ వ్యవసాయ పద్ధతులు అవలంబించడం, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు కంటింజెన్సీ ప్రణాళికలను అమలు చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా దిగుబడులను పెంచుకోవడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని అధికారులు రైతులకు వివరించారు. గ్రామ సభలో రైతులు తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# కోట్ల వ్యాపారం... చెత్త నిర్వహణలో సున్నా!

**- పండ్ల మార్కెటా... చెత్త డంపింగ్ యార్డా?**
**- బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ పాలకవర్గం నిర్లక్ష్యంతో దుర్వాసనలో ప్రజలు**
**- కుళ్లిపోయిన పండ్ల వ్యర్థాలతో జాతీయ రహదారే చెత్తకుప్ప**
**- చైర్మన్, కార్యదర్శి ఏం చేస్తున్నారు?**

అబ్దుల్లాపూర్ మెట్ -- ప్రభాత సూర్యుడుప్రతిరోజూ కోట్ల రూపాయల వ్యాపారం జరిగే బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ పరిసరాలు ప్రస్తుతం చెత్త డంపింగ్ యార్డును తలపిస్తున్నాయి.



కొత్తగూడెం చౌరస్తా వద్ద విజయవాడ జాతీయ రహదారి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో కుళ్లిపోయిన పండ్ల వ్యర్థాలను యథేచ్ఛగా పడేయడంతో ఆ ప్రాంతం మొత్తం దుర్గంధభరితంగా మారింది. ఫలితంగా స్థానికులు, రైతులు, వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్లో వ్యాపారం ముగిసిన తర్వాత కుళ్లిపోయిన పండ్లను సరైన విధంగా తొలగించకుండా రహదారి పక్కనే పడేయడం నిత్యకృత్యంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పందులు, కుక్కలు, ఇతర మూగజీవాలు చెత్త కుప్పల వద్ద స్వైర విహారం చేస్తూ రోడ్లపైకి పరుగులు పెట్టడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రతిరోజూ వేలాది మంది రైతులు, వ్యాపారులు, ఫుట్‌పాత్ విక్రేతలు ఈ మార్కెట్‌కు వస్తుంటారు. అయితే మార్కెట్‌కు వెళ్లే ప్రధాన మార్గమే దుర్వాసనతో నిండిపోవడంతో తీవ్ర అసౌకర్యం ఎదురవుతోందని వారు వాపోతున్నారు. రాత్రి వేళల్లో దుర్గంధం మరింత పెరిగి ఈగలు, దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**చైర్మన్, పాలకవర్గం కళ్లకు కనిపించడం లేదా?**

కోట్ల రూపాయల వ్యాపారం జరిగే ఫ్రూట్ మార్కెట్లో వ్యర్థాల నిర్వహణకు కనీస చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మార్కెట్ ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని పరిశుభ్రత కోసం వినియోగించలేరా ? ప్రత్యేక నిధులు కావాలా ? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మార్కెట్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి ప్రతిరోజూ ఈ ప్రాంతం గుండా వెళ్తున్నప్పటికీ చెత్త కుప్పలు, దుర్వాసన, ప్రజల ఇబ్బందులు కనిపించడం లేదా అని నిలదీస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కంటే ఆదాయాలు, పరిపాలనా వ్యవహారాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.




**తక్షణ చర్యలు చేపట్టాలి**

ఫ్రూట్ మార్కెట్ పరిసరాల్లో పేరుకుపోయిన పండ్ల వ్యర్థాలను వెంటనే తొలగించి, శాశ్వత వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని స్థానికులు, వ్యాపారులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. "బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ రాష్ట్రానికి ఆదాయం తెస్తోందా... లేక ప్రజలకు వ్యాధులు పంచుతోందా?" అనే ప్రశ్నకు అధికారులు, పాలకవర్గం సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని స్థానికులు మండిపడుతున్నారు.

# ముందస్తు చర్యలతో ప్రకృతి వైపరీత్యాల నష్టాలను తగ్గించవచ్చు: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## ఎల్‌నీనో ప్రభావంపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం -- తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని రైతులకు సూచన

హైదరాబాద్ ప్రభాత సూర్యుడుప్రకృతి వైపరీత్యాలను అరికట్టడం సాధ్యం



కాకపోయినా, ముందస్తు నివారణ చర్యలు, సమగ్ర ప్రణాళికతో వాటి వల్ల కలిగే నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎల్‌నీనో ప్రభావంపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, సవ్యసాచి ఘోష్, వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తదితరులతో కలిసి స్పీకర్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎల్‌నీనో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వివిధ శాఖలు చేపట్టాల్సిన ముందస్తు కార్యాచరణ, సంసిద్ధత, కంటింజెన్సీ ప్రణాళికలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ రైతులకు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఉలవ, పెసర, కంది, మినుములు, వేరుశనగ వంటి పంటలను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల సూచనల మేరకు అధిక దిగుబడి ఇచ్చే పంటల సాగును ప్రోత్సహించాలని అన్నారు. డ్రిప్ సాగు వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను విస్తృతంగా అమలు చేసి తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**'జలసిరి' కార్యక్రమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లాలి**

నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, వ్యవసాయ ఉత్పాదకత పెంపు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'జలసిరి' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని స్పీకర్ పిలుపునిచ్చారు. వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ఇంకుడు గుంతలు, చిన్న నీటి గుంటలు ఏర్పాటు చేయడం, వృథాగా పోతున్న నీటిని సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిలో పైప్‌లైన్ లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టి నీటి వృథాను నివారించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పంటలు, ఉద్యాన పంటలు, పండ్ల తోటలు, పూల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించాలని




కోరారు. సమావేశంలో రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు తమ యాక్షన్ ప్లాన్‌లు, కంటింజెన్సీ ప్రణాళికలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం స్పీకర్ తెలంగాణ జలసిరి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మూడు జిల్లాల అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.




ఖమ్మం, జూలై 21 ప్రభాత సూర్యుడుఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి జాతీయ రహదారులపై రోడ్డు భద్రతా ప్రమాణాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర రవాణ శాఖ కమీషనర్ ఇల్లంబర్తి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో జాతీయ రహదారులపై రోడ్డు భద్రత చర్యలు, ప్రమాదాల నివారణ, సుప్రీం కోర్టు మార్గదర్శకాల అమలు, అనుసరణ (కంప్లయన్స్) నివేదికల సమర్పణ, ప్రమాదాల తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలు, జాతీయ రహదారుల వెంట ఉన్న ఆసుపత్రుల మ్యాపింగ్, ఆక్రమణల తొలగింపు, అత్యవసర స్పందన వ్యవస్థ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఖమ్మం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నుండి సిపి సునీల్ దత్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినవి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు, క్రిటికల్ జంక్షన్లలో అవసరమైన రోడ్డు భద్రతా పనులను తక్షణమే చేపట్టాలని సూచించారు. జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల వెంట వాహనాల కోసం అవసరమైన పార్కింగ్ ప్రాంతాలు, ప్రతి 40 నుంచి 50 కిలోమీటర్లకు ఒకసారి ప్రజలకుఅవసరమైన పార్కింగ్, మరుగుదొడ్లు, ఇతర వే సైడ్ సదుపాయాల వివరాలతో కూడిన అనుసరణ నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ సమన్వయం చేసుకుని ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘనను నమోదు చేసి నిబంధనల ప్రకారం జరిమానాలు విధించే వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో ఉంచి, జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించాలని, అంబులెన్స్ సేవలు కూడా దానికి అనుసంధానమై ఉంచాలని తెలిపారు. జాతీయ రహదారు లకు సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల మ్యాపింగ్ పూర్తిస్థాయిలో ఉండాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై ఉన్న ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని, జాతీయ రహదారులకు అక్రమంగా ప్రవేశ మార్గాలు కల్పిస్తున్న దాబాలు, వాణిజ్య సంస్థలు, ఇతర నిర్మాణాలను కేంద్ర జాతీయ రహదారుల చట్టం ప్రకారం తొలగించాలని సూచించారు. జాతీయ రహదారుల సేఫ్టీ జోన్ పరిధిలో ఎలాంటి వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లను శాశ్వతంగా సరిదిద్దేందుకు అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు. బ్లాక్‌స్పాట్ల అభివృద్ధికి అవసరమైన పతిపాదనలను పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని వెంటనే సిద్ధం చేసి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌హెచ్‌ఏఐ, రోడ్లు-భవనాల శాఖ అధికారులు ఏటీఎంలు (అడ్వాన్స్డ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్), ఆక్రమణలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్లాన్, లే-బైలు (గ్రాఖఎ-ఎఎవం), వే సైడ్ అమెనిటీస్, బ్లాక్‌స్పాట్లు, తదితర అంశాలపై చేపట్టిన చర్యలకు సంబంధించిన సమగ్ర అనుసరణ నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. ఇకపై ప్రతి నెల మూడవ శుక్రవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని తప్పని సరిగా నిర్వహించి రోడ్డు భద్రత చర్యల పురోగతిని సమీక్షించాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

# కారేపల్లిలో డ్రైనేజీ వ్యవస్థ లేక చినుకు పడితే రహదారి జలమయం.



సింగరేణి జూలై 21 ప్రభాత సూర్యుడు .కారేపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం కురిసిన చిరుజల్లులకు గ్రామంలోని పురవీధుల్లోనే రహదారులు జలమయంగా మారాయి. రహదారికి ఇరువైపుల సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేక రహదారిపైనే వర్షపు నీరు నిల్వ ఉండడంతో పాదరక్షకులకు, వాహనదారులకు అష్ట, కష్టాలు పడుతున్నారు. సింగరేణి మండలం పేరుకే గొప్పగా చెప్పుకోవడానికి నిలుస్తుందని కనీసం గ్రామంలో సరైన సైడ్ డ్రైనేజ్ వ్యవస్థ లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. సింగరేణి మండలం 41 గ్రామపంచాయతీలలో అతిపెద్ద గ్రామపంచాయతీగా కొనసాగుతున్న కారేపల్లిలో సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షపు నీరు రోడ్లపై నిలుస్తుంది. వర్షపు నీరు రోడ్లపై నిలవడం వలన దోమలు విపరీతంగా పెరిగి అనారోగ్య పరిస్థితి నెలకొని స్థితి ఉందని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, మండల అధికారులు గ్రామంలో సైడ్ డ్రైనేజ్ నిర్మాణం ఏర్పాటుకు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పి ఏ సి ఎస్ చైర్మన్ పదవికి సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ అర్హులు.

చర్ల జులై 21(ప్రభాత సూర్యుడు.చర్ల మండల కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ, గత 30 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతు న్న బండారు రామకృష్ణ చర్ల పి. ఎ. సి. ఎస్ చైర్మన్ పదవి ఇవ్వాలని చర్ల మండలం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్నని కోరడం జరిగింది. గతంలో దీ=ా పార్టీ నుండి ఎన్ని ఇబ్బందులు తలపెట్టినా తనను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా వుంటూ, తాను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ ని గ్రామస్థాయి నుండి పటిష్టం చేస్తూ,కార్యకర్తలకు వెన్నుధన్నుగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ కి చర్లగాూజూ చైర్మన్ పదవికి అర్హుడు అని కాంగ్రెస్ నాయకులు డీసీసీ అధ్యక్షు లు దేవిప్రసన్నకి తెలపారు.అలాగే గతంలో కూడా చర్ల మండల అధ్యక్షుడు విషయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల అభిప్రాయాలు గాని జిల్లా కమిటీలో స్థానం పొందిన నాయకుల అభిప్రాయాలు గాని పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా జరిగిన మండల అధ్యక్షుడు నియామకంపై కూడా తమ తమ అభిప్రాయాలు వెల్లడించడం జరిగింది . ఈ సందర్భంగా కార్యకర్తల నాయకుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని డిసిసి ప్రెసిడెంట్ దేవి ప్రసన్న మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వారికి తగిన స్థానం లభిస్తుంది అని ఈ విషయాన్ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ గౌడ్ కీ తెలియజేస్తానని ఆమె తెలిపారు అలాగే పార్టీ నాయకులు కార్యకర్తలు మనోభావాల్ని పరిగణలోకి తీసుకొని పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేరిన నాయకులకి నామినేటెడ్ పదవులలో ఎటువంటి ప్రాధాన్యత ఉండదని అలాగే వెంజార్టీ



నాయకుల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ పార్టీ పదవులు ఉంటాయి అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ సి సెల్ మాజీ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్,చర్ల పి ఎ సి ఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, నూగురు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ,జవ్వాది రవి కుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ అలవాల మహేష్ నాయుడు,రత్నాజి,చర్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, యూత్ నాయకులు చీమకుర్తి సాయి చరణ్ యూత్ అధ్యక్షులు జితేంద్ర నాయుడు,సుందరి సురేష్,పటేల్ వెంకటేశ్వర్లు మేడిచర్ల కుమార్, చల్లకోటి వాసుదేవరావు, గూడపాటి రామకృష్ణ, తోటమల్ల వరప్రసాద్,కాకర్ల కుమార్ ,సర్పంచులు మంగమ్మ,అశోక్ కుమార్, అధ్యక్షులు వాసు, మాజీ ఎంపీటీసీ కాక ధర్మయ్య,కణితి నాగేశ్వరరావు రావు, కణితి శ్రీను, చల్ల పవన్, మేడబట్టిని మనోహర్, పూజారి రమణయ్య,మునిగేల సాగర్,తడికల నరసింహారావు, ఎడెల్లి తిరుపతిరావు,శ్రీకాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తీవ్ర బురదమయమైన... జాతీయ రహదారి



జులై 21 ప్రభాత సూర్యుడుపటాన్ చెరువు నియోజకవర్గం ఉమ్మడి జిన్నారం మండల మైనటువంటి అన్నారం... జంగంపేట ప్రధాన రహదారి భారీ వర్షానికి తీవ్ర బురదమయంగా మారింది!! రోడ్డుపై బురద నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రహదారికి మరమ్మత్తులు చేపట్టి రాకపోకలు సులభతరంగా చేయాలని సంబంధిత శాఖ అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## జిల్లా పరిపాలన అధికారిని ఆశ్రయించిన కౌన్సిలర్ల పాలకవర్గం



జులై 21 ప్రభాత సూర్యుడుగుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం సర్వేనెంబర్ 261 ప్రభుత్వ భూమి వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది!ఇప్పటివరకు 13 మంది కౌన్సిలర్లతో ప్రారంభమైన ఈ "మూడు ముక్కలాట"భూపోరాటం తాజాగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు మొత్తం పాలకవర్గం వరకు విస్తరించింది. అన్నారం 261 లో చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భూ అక్రమాలు,కబ్జాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కు మంగళవారం నాడు మూకుటమిగా ఏర్పడి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్, కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, మహిళ కౌన్సిలర్లు విజయలక్ష్మి, సోనీ,వరలక్ష్మీ,నిర్మల, రాజిరెడ్డి, కిషన్, సంజీవరెడ్డి మురళి, చక్రపాణి, కత్తి రమేష్, రాజశేఖర్ తదిరులు పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్

**కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు..**
**రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రార్ధనలు**



కూకట్పల్లి ప్రభాత సూర్యుడు హైదరాబాద్‌లోని ప్రసిద్ధ బల్కంపేట శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో ఆయన భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో పాటు సామరస్యపూర్వకంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు.పూజల అనంతరం ఆలయ అర్చకులు బండి రమేష్‌కు తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, లక్ష్మయ్య, క్రాంతి, కలికోట శంకర్, రాము, శ్రీకాంత్ పటేల్, మోహిత్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## 'అరతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి'



ప్రభాత సూర్యుడు: ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అరాతడి పంటల సాగుపై దృష్టి సారించాలని గుమ్మడిదల మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు మంగళవారం నాడు సూచించారు!వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున తక్కువ నీటితో పండే పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. పంటలు ఎంపికలో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలను తీసుకొని వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా సాగు ప్రణాళికలను రూపొందించుకోవాలని రైతులకు సూచించారు.

## చిత్తారమ్మ తల్లి ఆలయంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బండి రమేష్

**అమ్మవారికి ప్రత్యేక పూజలు -- రాష్ట్ర ప్రజల సుఖశాంతి, సమృద్ధి కోసం ప్రార్థనలు**



కూకట్పల్లి ప్రభాత సూర్యుడు ఆషాఢమాస బోనాల సందర్భంగా మూసాపేట్‌లోని శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో బోనాల ఉత్సవాలు భక్తుల కోలాహలం మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సమృద్ధి కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ



సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ప్రజల్లో భక్తి, ఐక్యత, సామరస్య భావాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఆలయ కమిటీ చైర్మన్ తూము శ్రీనివాసరావు, కర్క పెంటయ్య, గురజాల ఎల్లేష్, మల్లేష్ యాదవ్, కలికోట శంకర్, నయీమ్, వాసుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసుక వాగు ఉద్ధృతికి రోడ్డు కూలింది రాకపోకలు నిలిచిపోయాయి



ములుగు జూలై 21 (ప్రభాత సూర్యుడు )ములుగు జిల్లా వాజేడు మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో ఇసుక వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో వాగుపై ఉన్న రహదారి ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో తెలంగాణ చతిస్గడ్ రాష్ట్రాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చికుబెల్లి గ్రామ సమీపంలో 163 నేషనల్ హైవే పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం ఆరు నెలలు కావస్తున్న నత్త నడక పనులు కొనసాగుతున్నాయి వర్షాల నేపథ్యంలో ఇసుక వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో తాత్కాలికంగా ఉన్న రహదారి గండి పడడంతో రాకపోకలు నిలిచిపోయాయి సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా రహదారి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రజలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించాలని సూచించారు.రోడ్డు కూలిపోవడంతో సమీప గ్రామాలకు రాకపోకలు నిలిచిపోగా, రైతులు, విద్యార్థులు, అత్యవసర సేవలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దెబ్బతిన్న రహదారిని త్వరితగతిన పునరుద్ధరించి రాకపోకలు పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఇన్- సర్వీస్ టీచర్లకు టీట్-2026 పరీక్ష నిర్వహణ



జూలై 21 ప్రభాత సూర్యుడు సంగారెడ్డి ఇన్ సర్వీస్ టీచర్ల కోసం నిర్వహించే టీట్ -2026 పరీక్షలు సంబంధించిన షెడ్యూల్ ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది అని ఇంచార్జ్ డిఇఓ శంకర్ మంగళవారం నాడు వెల్లడించారు! ఈ యొక్క పరీక్ష సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేవలం అర్హత ఎలిబిల్లిటి కోసం మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు! డీఎస్సీ నియమకాలలో ఈటిజిటిట్ కు ఎలాంటి వెయిటేజీ ఉండదని స్పష్టం చేశారు. డిఎడ్, బి.ఎడ్ నిరుద్యోగ అభ్యర్థులు సాధారణ టిట్ ను తప్పనిసరిగా రాయలసీ ఉందన్నారు.

## భారీ యాక్సిడెంట్... ఎల్లిపాయలు ఎత్తుకెళ్లారు



జులై 21 ప్రభాత సూర్యుడుసంగారెడ్డి జిల్లా కంది మండలం మామిడిపల్లి తండా జాతీయ రహదారిపై ఎల్లిపాయల బస్తాలను తరలిస్తున్న భారీ లారీ ప్రమాదానికి గురైంది! ఈ యొక్క ఘటన విషయం తెలుసుకున్న స్థానికులు రహదారి గుండా వెళ్లేవాళ్లు బస్తాలను ఎత్తుకెళ్లారు. డ్రైవర్ అడ్డుకున్న ఫలితం లేకుండా పోయింది. పోలీసులు చేరుకునే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పోలీసులు వారించిన కొందరు పట్టించుకోవడం లేదని సమాచారం.

## ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి

మంచిర్యాల, ప్రభాత సూర్యుడు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో ఓటరు జాబితా సవరణ పురోగతిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సమీక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్ల తొలగింపు, వివరాల సవరణను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులను సేకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.



## ‘ఇరుముడి’ నుంచి బిగ్ అప్‌డేట్... డబ్బింగ్ ప్రారంభం

వీడియో రిలీజ్ ఈ క్రమంలోనే విడుదల చేసిన డబ్బింగ్ స్పెషల్ వీడియో సినిమాపై అంచనాలను పెంచేసిందిమాస్ మహారాజా రవితేజ, టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తె



రకెక్కుతున్న ఎమోషనల్ యాక్షన్ డ్రామా ‘ఇరుముడి’. ఈ మోస్ట్ అవైటెడ్ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. సినిమాకు సంబంధించిన డబ్బింగ్ కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమైనట్లు అనౌన్స్ చేస్తూ, ఒక స్పెషల్ మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు. రవితేజను ఒక భిన్నమైన రోల్‌లో ప్రెజెంట్ చేస్తున్న ఈ సినిమా డబ్బింగ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఆ వివరాలు చూద్దాం.. శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు – స్పెషల్ వీడియో హల్‌చల్: కేవలం రెండు మూడు రోజుల ప్యాచ్ వర్క్ షూటింగ్ మినహా ‘ఇరుముడి’ టాకీ పార్ట్ మొత్తం పూర్తయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. ఇక సినిమాను అనుకున్న సమయానికి థియేటర్లలోకి తీసుకురావడానికి పోస్ట్ ప్రొడక్షన్, రీరికార్డింగ్ పనులను శరవేగంగా జరుపుతున్నారు. ఈ క్రమంలోనే విడుదల చేసిన డబ్బింగ్ స్పెషల్ వీడియో సినిమాపై అంచనాలను పెంచేసింది. ఇక రొటీన్ మాస్ సినిమాలకు భిన్నంగా శివ నిర్వాణ ఈ కథను ఎంతో ఎమోషనల్‌గా డిజైన్ చేసినట్లు ఈ వీడియో చూస్తే అర్థమవుతోంది. అయ్యప్ప భక్తి.. తండ్రీ కూతుళ్ల అనుబంధం: ఈ సినిమా కథా నేపథ్యం చాలా ఆసక్తికరంగా ఉండబోతోంది. రవితేజ ఇందులో అయ్యప్ప భక్తుడిగా, అలాగే కూతురిని ప్రాణంగా ప్రేమించే తండ్రిగా ఒక సరికొత్త అవతారంలో కనిపించనున్నారు. సినిమాలో రవితేజ భార్యగా ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా, కూతురి పాత్రలో బేబీ నక్షత్ర నటిస్తుంది ..ఈ డబ్బింగ్ వీడియో లో రవితేజ తో పాటు ఆ పాపను కూడా చూడచ్చు. ఇక మరో కీలక పాత్రలో సాయి కుమార్ నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ అందిస్తున్న సంగీతం, ఇప్పటికే విడుదలైన పాటలు శ్రోతలను విపరీతంగా ఆకట్టుకుని సినిమాపై పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేశాయి. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఈ సినిమా స్క్రిప్ట్ గురించి ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. నిజానికి శివ నిర్వాణ ఈ కథను మొదట నాగచైతన్యకు వినిపించారట, కానీ డేట్స్ అడ్జెస్ట్ కాకపోవడం వల్లే రవితేజ ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చాడని టాక్. ఇన్‌స్టాగ్రామ్మార్కెటింగ్ ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతున్న ‘ఇరుముడి’ సినిమాపై రవితేజ ఫ్యాన్స్ భారీ ఆశలు పెట్టుకున్నారు.

## 10వ సీజన్‌లోకి ‘బిగ్ బాస్’.. ఇది ఆషామాషీ జర్నీకానే కాదు!




బిగ్ బాస్ ప్రజలకు ఇంతగా కనెక్ట్ అవ్వడానికి అందులోని కాన్‌ఫ్లిక్ట్ (సంఘర్షణ) – డ్రామా కీలకమైన క్వాలిటీస్. భారతీయ బుల్లితెర చరిత్రలో రియాలిటీ షోల అధ్యాయాన్ని తిరగరాసిన –బిగ్ బాస్– ఇప్పుడు తెలుగులో అత్యంత ప్రతిష్టాత్మకమైన 10వ సీజన్‌లోకి అడుగుపెడుతోంది. తొలినాళ్లలో ఈ షోపై సాంప్రదాయవాదుల నుంచి తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తాయి. పాశ్చాత్య సంస్కృతిని, వికృతమైన భావనలను దిగుమతి చేస్తూ సమాజాన్ని చెడగొడుతున్నారంటూ పెదవి విరిచిన వాళ్లెందరో.. సినిమాలలోని వేగానికి అలవాటుపడిన ప్రేక్షకులు గంటల తరబడి సాగే ఈ ల్యాగ్ రియాలిటీ షోలను ఎలా ఆదరిస్తారనే సందేహాలు కూడా వ్యక్తమయ్యాయి. కానీ అన్ని ప్రతికూలతలను, సవాళ్లను అధిగమించి తెలుగు రాష్ట్రాల్లో బిగ్ బాస్ షో 9 సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకుని 10వ సీజన్‌కు చేరుకోవడం అంటే ఇది ఆషామాషీ ప్రయాణం ఎంతమాత్రమూ కాదు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో తెలుగు బిగ్ బాస్ షో విజయంలో నాగార్జున పాత్ర అత్యంత కీలకమైనది. గత కొన్ని సీజన్లుగా హోస్ట్‌గా వ్యవహరిస్తూ ఆయన సృష్టించిన సంచలనాలు అసాధారణమైనవి. శని, ఆదివారాల్లో కంటెస్టెంట్లకు క్లాస్ పీకే క్రమంలోనైనా... వారి మధ్య ఉన్న చిక్కుముడులను విప్పే విషయంలోనైనా తనదైన శైలిలో షోను నడిపిస్తూ బోరింగ్ అనే పదానికి తావు లేకుండా చేస్తున్నారు. వచ్చే సెప్టెంబర్‌లో ఈ వేడుక మరింత గ్రాండ్‌గా షురూ కానుంది. జియో స్టార్ నెట్‌వర్క్ ఒకేసారి తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బంగ్లా భాషల్లో బిగ్ బాస్ కొత్త సీజన్లను లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. నాగార్జునతో పాటు సల్మాన్ ఖాన్, విజయ్ సేతుపతి, కిచ్చా సుదీప్, మోహన్ లాల్, సౌరభ్ గంగూలీ వంటి దిగ్గజాలు హోస్ట్‌లుగా వ్యవహరిస్తుండటంతో ఈసారి క్రేజ్ దేశవ్యాప్తంగా నెక్స్ట్ లెవెల్‌కు చేరింది. ప్రపంచవ్యాప్తంగా కొరియా సర్వైవల్ షోలు... అమెరికన్ గేమింగ్ ఫార్మాట్లు వంటి సరికొత్త రియాలిటీ షోలు వస్తున్నా కానీ.. భారతదేశంలో బిగ్ బాస్ సాధించిన మాస్ ఫాలోయింగ్‌ను ఏ ఇతర షో కూడా అందుకోలేకపోయింది. దీనికి ప్రధాన కారణం ఈ షోకు ఉన్న మానసిక విశ్లేషణాత్మక స్వరూపమే. సమాజంలోని వేర్వేరు నేపథ్యాలు, విభిన్న మనస్తత్వాలు కలిగిన వ్యక్తులను ఒకే పైకప్పు కింద వంద రోజుల పాటు బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా ఉంచినప్పుడు...వారిలో వచ్చే ప్రవర్తనా మార్పులను వీక్షకులు తమ సొంత జీవితాలకు అన్వయించుకుంటారు. నటనకు తావులేని అసలైన మనుషుల ఎమోషన్స్, మానవ సంబంధాలలోని సంక్లిష్టతలు ప్రత్యక్షంగా కనిపించడమే దీని విజయ రహస్యం. బిగ్ బాస్ ప్రజలకు ఇంతగా కనెక్ట్ అవ్వడానికి అందులోని కాన్‌ఫ్లిక్ట్ (సంఘర్షణ) – డ్రామా కీలకమైన క్వాలిటీస్. షోలో పెట్టే ప్రతీ టాస్క్ కూడా కేవలం శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాక... పోటీదారుల ఓర్పును, వ్యూహాత్మక ఆలోచనను, నాయకత్వ లక్షణాలను పరీక్షించేలా ఉంటుంది. ఒత్తిడి పెరిగినప్పుడు మనుషులు ఎలా స్పందిస్తారు? స్నేహం– స్వార్థం మధ్య ఎలాంటి గీత గీస్తారు అనే కోణాలు ప్రేక్షకుల్లో తీవ్రమైన ఉత్సుకతను పెంచుతాయి. ప్రతి రోజూ ఎపిసోడ్ పూర్తయ్యాక ఏది తప్పు, ఏది ఒప్పు అని వీక్షకులే స్వయంగా తీర్పులు చెప్పుకునేలా ఈ షో వాతావరణాన్ని నిర్మిస్తుంది.

## కోట్లు కొల్లగొడుతోంది!

## సోషల్ మీడియా ఆర్జనలో నంబర్-1 హీరోయిన్

ఇటీవల ‘స్త్రీ 2’ సాధించిన భారీ బాక్సాఫీస్ విజయం తర్వాత శ్రద్ధా కపూర్ తన రెమ్యునరేషన్‌ను భారీగా పెంచారు కేవలం బాలీవుడ్ లోనే కాకుండా సౌత్ అంతటా ఫాలోయింగ్ సంపాదించుకున్న గొప్ప కథానాయిక శ్రద్ధా కపూర్. అందానికి అందం, ప్రతిభతో దీనిని సాధించింది. గ్లామర్ రంగంలో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ బాలీవుడ్ భామ ప్రస్తుతం సోషల్ మీడియా ప్రపంచంలో సైతం తిరుగులేని రాణిగా దూసుకుపోతున్నారు. కేవలం సినిమాల ద్వారానే కాకుండా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అత్యధిక ఆదాయం ఆర్జిస్తున్న భారతీయ నటీమణుల్లో అగ్రస్థానంలో నిలిచారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 9.3 కోట్ల (93 మిలియన్ల)కు పైగా అనుచరులతో భారతదేశంలోనే అత్యధిక ఫాలోయింగ్ ఉన్న ప్రముఖులలో ఒకరిగా రికార్డు సృష్టించిన శ్రద్ధా... డిజిటల్ ప్రమోషన్ల ద్వారా కోట్లాది రూపాయలు ఆర్జిస్తూ సోషల్ మీడియాలలో నంబర్ వన్ సంపాదకురాలిగా మారారు.శ్రద్ధా కపూర్ కు ఉన్న భారీ ఫాలోయింగ్‌ను దృష్టిలో ఉంచుకుని బ్రాండ్లు ఈ బ్యూటీతో ఒప్పందాలు చేసుకోవడానికి క్యూ కడుతున్నాయి. దీంతో ఇన్‌స్టాగ్రామ్‌లో శ్రద్ధా చేసే ఒక్కో ప్రమోషనల్ పోస్ట్‌కు మైండ్ బ్లాకింగ్ రెమ్యునరేషన్ అందుకుంటున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక్క బ్రాండెడ్ పోస్ట్ లేదా రీల్ ద్వారా ప్రచారం చేయడానికి సుమారు 1 కోటి నుండి 1.5 కోట్ల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఈ బ్యూటీకి ఉన్న క్రేజ్ దృష్ట్యా ప్రముఖ కంపెనీలు కూడా ఈ స్థాయి మొత్తాన్ని చెల్లించడానికి సిద్ధపడుతున్నాయి. కేవలం ఇన్‌స్టాగ్రామ్‌కే పరిమితం కాకుండా... ఇతర సోషల్ మీడియా వేదికలపైనా శ్రద్ధా దూకుడుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్ – ఎక్స్ (ట్విట్టర్) రెండింటినీ కలిపి ఒకేసారి క్యాంపెయిన్ ప్రమోషన్ చేయాలంటే శ్రద్ధా కపూర్ భారీ ప్యాకేజీని డిమాండ్ చేస్తున్నారు. ఈ రెండు ప్లాట్‌ఫామ్‌లలో క్రాస్ ప్రమోషన్ చేయడానికి సుమారు 1.5 కోట్ల నుండి 2 కోట్ల రూపాయల వరకు ఛార్జ్ చేస్తుండటం విశేషం. ప్రస్తుతం శ్రద్ధా కపూర్ పలు దిగ్గజ జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన బిస్క్ ఫామ్–రిచ్ మేరీ ప్రచారంతో పాటు పాల్మోనాస్, లాక్మే, వీట్ వంటి అగ్రగామి బ్రాండ్లతో ప్రచారకర్తగా శ్రద్ధా భాగస్వామ్యం కొనసాగుతోంది. తరచుగా ఈ బ్రాండ్లకు సంబంధించిన వినూత్న వీడియోలు– పోస్టులను డిజిటల్ వేదికలపై షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకోవడంతో పాటు బ్రాండ్ విలువను సైతం విపరీతంగా పెంచుతున్నారు. సోషల్ మీడియా ద్వారా శ్రద్ధా కపూర్ సంపాదిస్తున్న నెలవారీ, వార్షిక ఆదాయాలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ స్పాన్సర్డ్ పోస్టులు, బ్రాండ్ రీల్స్ ద్వారా నెలకు సుమారు 2.5 కోట్ల నుండి 3 కోట్ల రూపాయల వరకు ఆర్జిస్తున్నారు. ఈ లెక్కన కేవలం సోషల్ మీడియా– డిజిటల్ బ్రాండ్ ప్రమోషన్ల ద్వారానే ఏడాదికి 25 కోట్ల నుండి 30 కోట్ల రూపాయలకు పైగా ఆదాయాన్ని అందుకుంటూ, సినిమాలకు సమాంతరంగా భారీ డిజిటల్ సామ్రాజ్యాన్ని ఏలుతున్నారు.



## లెనిన్ సక్సెస్ పై అక్కినేని హీరోలు..!



అక్కినేని అఖిల్ ‘లెనిన్’ చిత్రంతో పదేళ్ల తర్వాత భారీ హిట్ అందుకోవడంతో అక్కినేని కుటుంబం సంతోషంలో మునిగిపోయింది. ఈ సినిమా కోసం తన పనులన్నీ పక్కనబెట్టి శ్రమించిన నాగార్జున, సినిమా మంచి వసూళ్లు సాధించడంతో రిలాక్స్ అయ్యాడు. తాజాగా జరిగిన మూడో సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన నాగచైతన్య.. సినిమాపై తన తండ్రి నాగార్జునకు ఉన్న అంకితభావాన్ని, పట్టుదలను ఎంతగానో కొనియాడారు.ఈ వేడుకలో నాగచైతన్య తమ్ముడు అఖిల్ అద్భుత నటనను, ‘లెనిన్’ లాంటి వైవిధ్యమైన కథను ఎంచుకున్న అతని నిర్ణయాన్ని ప్రశంసించారు. చిత్ర బృందం పడ్డ సమష్టి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని చైతన్య పేర్కొన్నారు. మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించిన ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించగా, థమన్ సంగీతం అందించారు.

## బాలయ్య కోసం యాదయ్య..??




గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఒక ఆసక్తికరమైన వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో టాలెంటెడ్ తెలుగు నటి ఐశ్వర్య రాజేష్ ఒక కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం.?అయితే, ఆమె ఇందులో హీరోయిన్‌గా కాకుండా పూర్తి నెగిటివ్ షేడ్స్1 ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నట్లు టాక్. యువసుధా ఆర్ట్స్, ఎస్‌ఎల్‌వి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. బాలయ్యకు విలన్‌గా ఐశ్వర్య రాజేష్ నటిస్తే సినిమా నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

## ఇక ఆలస్యం లేదు..

## అజిత్ నెక్స్ట్ మూవీపై కోలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ ఊరట!

2026లో కోలీవుడ్ లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల లిస్ట్ లో అజిత్ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక స్థానం ఉంది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కొత్త సినిమా గురించి గత కొన్ని నెలలుగా ఎన్నో ఊహాగానాలు వినిపించినా, ఇప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా మారినట్లు సినీ వర్గాలు భావిస్తున్నాయి. చాలా కాలంగా సైలెంట్ గా ఉన్న ఈ ప్రాజెక్ట్ మళ్లీ వేగం అందుకోనున్న సంకేతాలు కనిపిస్తుండటంతో అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ముఖ్యంగా సినిమా నిర్మాణ ప్రక్రియ ఇక ఆలస్యం కాకుండా ముందుకు సాగే దిశగా అడుగులు పడుతున్నాయనే సంకేతాలు ఇండస్ట్రీకి సానుకూలంగా మారాయి. అజిత్ రీసెంట్ టైమ్ లో సినిమాల కంటే తన పర్సనల్ ఇంట్రెస్ట్‌లు, ఇంటర్నేషనల్ మోటార్‌స్పోర్ట్స్‌కు ఎక్కువ టైమ్ కేటాయించడంతో ఆయన తదుపరి సినిమా ఎప్పుడు మొదలవుతుందనే ప్రశ్న తరచూ వినిపించింది. అయితే ఇప్పుడు ఆ నిరీక్షణ ముగిసే దశకు చేరిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



ఒక స్టార్ హీరో గ్యాప్ తీసుకున్నప్పుడు దాని ఇంపాక్ట్ కేవలం ఫ్యాన్స్ పైనే కాదు, థియేటర్ల నుంచి డిస్ట్రిబ్యూటర్లు, ఓటీటీ సంస్థలు, విదేశీ మార్కెట్ వరకు విస్తరిస్తుంది. అందుకే అజిత్ కొత్త సినిమా కదలికలను ట్రేడ్ వర్గాలు కూడా ఆసక్తిగా గమనిస్తున్నాయి. 2026లో కోలీవుడ్ లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల లిస్ట్ లో అజిత్ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక స్థానం ఉంది. రజనీకాంత్, కమల్ హాసన్, సూర్య, విజయ్ సేతుపతి వంటి స్టార్ హీరోల సినిమాలు వరుసగా లైన్లో ఉన్నప్పటికీ, అజిత్ సినిమా అనౌన్స్‌మెంట్ పై మాత్రం స్పెషల్ ఇంట్రెస్ట్ కనిపిస్తోంది. దీనికి మెయిన్ రీజన్ ఆయనకున్న స్ట్రాంగ్ మార్కెట్‌తో పాటు ప్రతి సినిమా ఈవెంట్‌లా మారిపోవడమే. రీసెంట్ టైమ్ లో భారీ బడ్జెట్ సినిమాలు ప్రారంభం కావడానికి ముందే నెలల తరబడి ప్లాన్స్ రూపొందించడం సాధారణంగా మారింది. స్క్రిప్ట్ నుంచి లొకేషన్లు, టెక్నికల్ టీమ్, షూటింగ్ షెడ్యూల్స్ వరకు ప్రతి అంశాన్ని పక్కాగా ప్లాన్ చేసిన తర్వాతే సెట్స్‌పైకి వెళ్లే ధోరణి పెరిగింది. ఆ కారణంగా కొంత ఆలస్యం జరిగినా, ఒకసారి వర్క్ ప్రారంభమైతే వేగంగా పూర్తయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సినిమాసమీక్షలు అజిత్ నెక్స్ట్ మూవీ కూడా అదే దిశగా ముందుకు సాగుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, ఒకసారి షూటింగ్ మొదలైతే ఈ సినిమా 2026–27 కోలీవుడ్ లో మోస్ట్ ప్రిస్టీజియస్ ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే అవకాశాలున్నాయని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో ప్రస్తుతానికైతే ఓ విషయం స్పష్టమవుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్ విషయంలో ఆలస్యం అనే మాటకు తెరపడే సమయం ఆసన్నమైంది.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555